క్లుప్తంగా

మద్యం పట్టివేత



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం

నల్లగొండ క్రైం : నల్లగొండ రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం రైల్వేస్టేషన్‌లో ఎస్‌ఐ సాలకమ్మ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు ప్లాట్‌ఫాంపై బ్యాగులో రూ.9900 విలువైన మద్యం బాటిళ్లను ఉంచి వెళ్లిపోయారు. బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ అధికారులకు అప్పగించినట్లు ఎస్‌ఐ తెలిపారు. తనిఖీల్లో సిబ్బంది స్వామి, శ్రీనయ్య, వెంకన్న, నాగరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రత్తిపల్లి మాజీ సర్పంచ్ రాములు మృతి



నివాళులర్పిస్తున్న నాయకులు

మునుగోడు: మండలంలోని రత్తిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జనగం రాములు (100) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం వివిధ సంఘాల, పార్టీల నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సుంకరి మల్లేష్‌గౌడ్, మాదగోని శ్రీనివాస్‌గౌడ్, పోలగోని సత్యంగౌడ్, గుర్జ రామచంద్రం, సర్పంచ్ నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్‌గౌడ్, చాపల శ్రీను, ఈదులకంటి కైలాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

బీజేపీ గెలుపునకు కృషి చేయాలి

మర్రిగూడ : మునుగోడు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి యాస అశోక్‌రెడ్డి కోరారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట బోయపల్లి రాజుగౌడ్, రాజేందర్‌నాయక్, పగిళ్ల లింగస్వామి, వెంకటేష్, చాపల వెంకన్న, గ్యార రామలింగం, పెద్దులుగౌడ్, గ్యార యాదగిరిలు ఉన్నారు.

రామరాజు గెలుపు కోరుతూ పాదయాత్ర

కనగల్ : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పిల్లి రామరాజు గెలుపు కోరుతూ గురువారం కనగల్ మండల పరిధిలోని పొనుగోడు, రాంచంద్రపురం, కురంపల్లి గ్రామస్తులు ఆయా గ్రామాల నుంచి దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవస్థానం వరకు పాదయాత్ర చేసి ఆలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాశం లింగయ్య, ఆర్లెళ్ల నర్సింహ, మోపురి గణేశ్‌చారి, పాశం నాగేందర్, పులకరం జయకృష్ణ, జోగు ప్రకాష్, చాడ శ్రీను, పాశం నాగరాజు, శ్రవణ్, కొండ రాజు, చాడ వేణు, కొండ జగన్, పాశం కుమార్, శివ, శ్రవణ్, లక్ష్మణాచారి తదితరులున్నారు.

'విశ్వసనీయత కోల్పోయిన రాజగోపాల్‌రెడ్డి'

చౌటుప్పల్ : సొంత ప్రయోజనం కోసం పార్టీలు మారడంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోయారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. మునుగోడులో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. రాజగోపాల్‌రెడ్డి పార్టీ మారడంతో బీజేపీకి కలిగే నష్టం ఏమీలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల, మున్సిపల్ అధ్యక్షులు రిక్కల సుధాకర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బాతరాజు సత్యం, కాయితి రమేష్, పాలకూర్ల జంగయ్య పాల్గొన్నారు.

విభిన్న రంగాల్లో బాలికల ప్రతిభ

- చిత్ర లేఖనం, నృత్యం, టేబుల్ టెన్నిస్‌లో మెరికలు
- చదువుతోపాటు కళల్లో మేటి



సైనికుల గురించి తెలియజేస్తూ మేఘన వేసిన చిత్రం



నృత్య ప్రదర్శన చేస్తున్న వెన్నెలవర్షిత



స్టేట్ ఫస్ట్ ర్యాంకింగ్ సర్టిఫికెట్‌తో జక్కల గౌరీ

రామగిరి(నల్లగొండ): ఒక వైపు చదువుకుంటూనే ప్రతిభకు పదునుపెడుతూ ఇష్టమైన కళల్లో రాణిస్తున్నారు పలువురు బాలికలు. నల్లగొండ పట్టణానికి చెందిన గుర్రం మేఘన, గడ్డం శ్రీజ, పందిరి వెన్నెల వర్షితలు చిత్రలేఖనం, మైక్రోఆర్ట్స్, కూచిపూడి నృత్యంలో ప్రతిభ చాటుతున్నారు.

చిత్రలేఖనంలో మేఘన భళా..

నల్లగొండ పట్టణానికి చెందిన గుర్రం వెంకటేశ్ -మాధవి కుమార్తె మేఘన 7వ తరగతి చదువుతోంది. 6 సంవత్సరాల వయస్సు నుంచి చిత్రాలు వేయడం ప్రారంభించింది. ఇప్పటివరకు సుమారు 1500 పైగా చిత్రాలు వేసింది. ప్రతి చిత్రంలో సందేశాలను చూపించడం మేఘన ప్రత్యేకత. పండ్లు, డ్రై ఫ్రూట్స్, ఆకులపై ఇలా వినూత్న రీతిలో చిత్రాలు గీయడం మేఘన సొంతం.

కూచిపూడిలో రాణిస్తున్న వెన్నెలవర్షిత

నల్లగొండ పట్టణం శివాజీనగర్‌కు చెందిన వెన్నెలవర్షితకు చిన్ననాటి నుంచే శాస్త్రీయ నృత్యం అంటే మక్కువ. ఒకటో తరగతి చదివే నాటి నుంచే కూచిపూడి నేర్చుకోవడం ప్రారంభించింది. కూచిపూడిలో సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసింది. ఇప్పటి వరకు సుమారు 50 వరకు నృత్య ప్రదర్శనలు చేసి ప్రముఖుల ప్రశంసలు అందుకుంది. నృత్యంతోపాటు ఖాళీ సమయాల్లో చిత్రలేఖనం కూడా వేస్తుంది. 2019లో బాలల దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన జాతీయ నృత్య పోటీల్లో పాల్గొని ప్రశంసా పత్రాన్ని అందుకుంది.

టేబుల్ టెన్నిస్‌లో దిట్ట

నల్లగొండ పట్టణంలోని శివాజీనగర్‌కు చెందిన జక్కల గౌరీ 4వ తరగతి నుంచి టేబుల్ టెన్నిస్ ఆడుతోంది. 2016 నుంచి తెలంగాణ రాష్ట్రం తరపున నేషనల్స్ ఆడుతోంది. ఇంటర్ చదువుతున్న గౌరీ.. స్కూల్ గేమ్స్‌లో రెండుమార్లు నేషనల్స్ ఆడింది. 2019లో హైదరాబాద్‌లో జరిగిన టోర్నమెంట్స్‌లో స్టేట్ ఛాంపియన్‌షిప్ దక్కించుకుంది.

సందేశాత్మక అంశాలతో చిత్రాలు వేశా



ఇప్పటి వరకు నేను గీసిన చిత్రాల్లో అత్యధికంగా సందేశాత్మక అంశాలు ఉంటాయి. అందులో చాలా వరకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రాలు ఉన్నాయి. అవకాశం వస్తే సీఎం కేసీఆర్‌ను కలవాలనేది నా కోరిక.

– గుర్రం మేఘన, చిత్ర లేఖనం

కూచిపూడి నృత్యంలో పీహెచ్‌డీ చేస్తా



చిన్ననాటి నుంచే డాన్స్ అంటే ఇష్టం. అందులో కూచిపూడి అంటే బాగా ఇష్టం. కూచిపూడిలో పీహెచ్‌డీ చేయాలనేది నా కోరిక. సర్టిఫికెట్ పూర్తి చేశా. నాలాగా నృత్యం చేయాలనుకునే వారికి ఉచితంగా నృత్యం నేర్పిస్తా. ఖాళీ సమయాల్లో చిత్ర లేఖనం వేస్తుంటా.

– పందిరి వెన్నెలవర్షిత, శాస్త్రీయనృత్యం

టేబుల్ టెన్నిస్ అంటే మక్కువ



చిన్న నాటి నుంచి టేబుల్ టెన్నిస్ అంటే మక్కువ. ఎలాగైన ఇండియా తరపున ఆడాలనేది నా కోరిక. నేషనల్ ఛాంపియన్‌షిప్ సాధనే లక్ష్యంగా ప్రాక్టీస్ చేస్తున్నా. ఇప్పటి వరకు స్టేట్ ఛాంపియన్‌షిప్ సాధించా. కోచ్, తల్లితండ్రుల ప్రోత్సాహం మరువలేనిది.

– జక్కల గౌరీ

గ్రంథాలయానికి ఫర్నీచర్ అందజేత

కనగల్ : మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయానికి ఐదు వేల రూపాయల విలువ గల ఫర్నీచర్‌ను గ్రామ పంచాయతీ కార్యదర్శి పాలవర్తి ఆశ గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బచ్చగోని కిరణ్, గ్రంథాలయ అధికారి కుసుమ, నెలగొండరాశి మహేష్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదు

కేతేపల్లి : కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు లేదని డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు జటంగి వెంకటనర్సయ్యయాదవ్, డీసీసీ కార్యదర్శి కోట పుల్లయ్య అన్నారు. గురువారం వారు కేతేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పథకాలను కాంగ్రెస్ పార్టీ కాపీకొట్టి మేనిఫెస్టోలో చేర్చిందని ఎమ్మెల్యే వ్యాఖ్యానించడం అర్థరహితమన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో తెలంగాణ ప్రజలంతా కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

నేడు, రేపు ఎన్నికల అధికారులకు శిక్షణ



అధికారులకు సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్

నకిరేకల్ : శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 27, 28 తేదీల్లో నకిరేకల్‌లోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో ఏపీఓ, పీఓ, సెక్టార్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్, నకిరేకల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. నకిరేకల్ ఆర్‌ఓ కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని తహసీల్దార్లకు, మాస్టర్ ట్రైనర్లతో సమావేశం నిర్వహించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

దుర్గామాత శోభాయాత్ర

మర్రిగూడ : దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మర్రిగూడ మండల కేంద్రంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహ శోభాయాత్ర గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళలు కోలాటాలు వేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఊరె భూపతయ్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అర్థం దామోదర్, గౌరవ అధ్యక్షుడు మిర్యాల రఘురాములు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు సమష్టిగా కృషిచేయాలి



నార్కట్‌పల్లి : ఎల్లారెడ్డిగూడెంలో ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



కట్టంగూర్ : పరడ గ్రామంలో బుట్ట అల్లుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

- జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్ : త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషిచేయాలని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం కట్టంగూర్ మండలంలోని కల్మెర, పరడ, నారెగూడెం, ఈదులూరు, పందెనపల్లి గ్రామాల్లో గొర్రెలు మేకల పెంపకందారుల సమాఖ్య చైర్మన్ దూదిమెట్ల బాలరాజుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. అనంతరం మండలంలోని పందెనపల్లి, కట్టంగూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో నకిరేకల్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, మండల ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, సర్పంచ్‌లు పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, పుట్ట సజన వెంకట్‌రెడ్డి, కురిమిల్ల పూలమ్మ, ఎంపీటీసీ ఎడ్ల పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

నార్కట్‌పల్లి : కారు గుర్తుకు ఓటు వేసి నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని ఎంపీ, నకిరేకల్ ఎన్నికల ఇన్‌చార్జ్ బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నార్కట్‌పల్లి మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెంలో గురువారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని అన్నారు. చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ తాను గెలిచిన నాటి నుంచి ప్రజలతో ఉంటూ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో అభివృద్ధి పనులు చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, బత్తుల అనంతరెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే చిరుమర్తిపై ఆరోపణలు తగవు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్, జెడ్పీటీసీ

నకిరేకల్ : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి-గంగాధర్‌రావు దంపతులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీ నగేష్, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డిలు అన్నారు. గురువారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రొటోకాల్ పాటించడం లేదని ప్రకటించడం సరైంది కాదన్నారు. తప్పుడు కేసులు పెడుతున్నారని అసత్య ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. ఎంపీపీ మూడేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం లేదన్నారు. ఈ సమావేశంలో సోమ యాదగిరి, మురారిశెట్టి కృష్ణమూర్తి, పెండెం సదానందం, రాచకొండ వెంకన్నగౌడ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారు



మాట్లాడుతున్న పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం తిప్పర్తిలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలే తమ పార్టీ కార్యకర్తలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో కంటే ఎక్కువ మెజార్టీ వస్తుందన్నారు. డబ్బుల కోసమే మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. పార్టీ మారిన నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అంతాయిగూడెం, రాయినిగూడెం సర్పంచ్‌లు సిరిగిరి పద్మవెంకట్‌రెడ్డి, నాగయ్య మాట్లాడుతూ తాము పార్టీ మారుతున్నామని వస్తున్న వార్తలను ఖండించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కందుల రేణుక లక్ష్మయ్య, జీడిపల్లి వెంకట్‌రెడ్డి, లోడంగి గోవర్ధన్, ఊట్కూరు సందీప్‌రెడ్డి, వనపర్తి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు మోయిజ్, భాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి సివిల్ సర్వీసెస్ పుస్తకాల బహూకరణ



పుస్తకాలు అందజేస్తున్న మిద్దెల శ్యాం

చిట్యాల : గుండ్రాంపల్లిలో ఆ గ్రామ యువకులు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న గ్రంథాలయానికి అదే గ్రామానికి చెందిన మిద్దెల శ్యాం-కమల దంపతులు 54 రకాల సివిల్ సర్వీసెస్ పుస్తకాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా శ్యాం మాట్లాడుతూ నిరుద్యోగులు పోటీ పరీక్షల పుస్తకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్, వెల్లంకి పురుషోత్తమచారి, అంతటి శివలింగం, శిశెట్టి శివప్రసాద్, గోపగోని శ్రీనివాస్, మండలోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంజీయూ క్రీడల క్యాలెండర్ విడుదల

నల్లగొండ రూరల్: మహాత్మాగాంధీ యూనివర్సిటీ క్రీడల క్యాలెండర్‌ను గురువారం వైస్ చాన్స్‌లర్ గోపాల్‌రెడ్డి యూనివర్సిటీలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లోనూ రాణించి జాతీయ స్థాయిలో ఎంజీ యూనివర్సిటీకి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ నెల 27 నుంచి జనవరి 8 వరకు యూనివర్సిటీలో 20 కేటగిరీల్లో బాలురు, బాలికలకు కలిపి మొత్తం 34 క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కృష్ణారావు, అధ్యాపకులు రవి, ఉపేందర్‌రెడ్డి, అరుణప్రియ, మద్దిలేటి, మురళి పాల్గొన్నారు.



క్రీడా క్యాలెండర్ విడుదల చేస్తున్న వైస్ చాన్స్‌లర్ గోపాల్‌రెడ్డి తదితరులు

బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నల్లగొండ పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



ఓటు వేయాలని కోరుతున్న కంచర్ల రమాదేవి

నల్లగొండ టూటౌన్ : బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని వివిధ వార్డుల్లో ఎమ్మెల్యే కంచర్ల ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే వ్యవసాయంతోపాటు రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, వృద్ధులకు, దివ్యాంగులకు ఆసరా పింఛన్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఓడిపోతే పత్తా లేకుండా పోయి ఎన్నికలు రాగానే వచ్చిన నాయకులను నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అహ్మద్ కలీం, బోనగిరి దేవేందర్, జనార్దన్‌రావు, కవి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసమే బీఆర్ఎస్‌లో చేరుతున్నారు

తమ వార్డులను అభివృద్ధి చేసుకోవడానికే వివిధ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని బీజేపీ కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మీవెంకన్న, ఎంఐఎం కౌన్సిలర్ కొమ్ము నాగలక్ష్మి, ఎంఐఎం నాయకుడు కొమ్ము శంకర్, అదేవిధంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు గురువారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన పది, పన్నెండు మంది కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని, ఎన్నికలకు కొద్ది రోజుల ముందు వారు పార్టీలోకి రానున్నట్లు వెల్ల డించారు. తాను ప్రజలను నమ్ముకున్నానని, నిత్యం ప్రజల్లో ఉంటూ వారి అభ్యున్నతి కోసం పాటు పడుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్బగోని రమేష్... మన్యు శ్రీనివాస్, కౌన్సిలర్ దత్త గణేశ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బోనగిరి దేవేందర్, సందినేని జనార్దన్‌రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కంచర్ల సతీమణి ఎన్నికల ప్రచారం

కనగల్ మండలంలోని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గురువారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించి నల్లగొండ పట్టణంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. పట్టణంలోని పూజిత అపార్ట్‌మెంట్‌లో ఇంటింటికి వెళ్లి తన భర్త భూపాల్ రెడ్డికి ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లగొండ పట్టణాన్ని తన భర్త భూపాల్‌రెడ్డి అభివృద్ధి చేసి చూపించారని తెలిపారు. కేసీఆర్ పాలనతోనే ప్రజల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాలె శరణ్యారెడ్డి, మాజీ ఎంపీపీ రజితారెడ్డి, మందడి లిఖితాసైదిరెడ్డి, కవిత, కుసిరెడ్డి సరోజ, కత్తుల సంధ్య, కంచర్ల విజయ తదితరులు పాల్గొన్నారు.

మూసీని పర్యాటక కేంద్రంగా మారుస్తా

- నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం



వల్లభాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న వేముల వీరేశం

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాక మూసీ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మారుస్తామని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మండలం వల్లభాపురం. ఓగోడు, నడిగూడెం, పాలెం, నోముల గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వల్లభాపురం గ్రామంలో సర్పంచ్ మల్లెబోయిన జయమ్మ, ఎంపీటీసీ యాస్మిన్, ఉప సర్పంచ్ నయీంతోపాటు ఆయా గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన పలువురు వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ప్రతిఒక్కరూ కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నకిరేకంటి ఏసుపాదం, పన్నాల రాఘవరెడ్డి, యాసా కరుణాకర్‌రెడ్డి, నకిరేకంటి నరేందర్, గాదగోని కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నల్లగొండ రూరల్ : కంచనపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆడిట్ అధికారి రమాదేవి



చిట్యాల : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ సీఈఓ బ్రహ్మచారి



కనగల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈఓ రాంచంద్రారెడ్డి



మునుగోడు : కల్వలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని కంచనపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీఈఓ అనంత రెడ్డితో కలిసి వ్యవసాయ ఆడిట్ అధికారి రమాదేవి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం ఇన్‌చార్జ్ నవీన్‌బట్టు, రైతులు మల్లయ్య, సైదులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : పీఏసీఎస్ ఆధ్వర్యంలో చిట్యాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పీఏసీఎస్ సీఈఓ కె.బ్రహ్మచారి ప్రారంభించారు. అదేవిధంగా చిట్యాల మండలంలోని ఎలికట్టె, నేరడ, వట్టిమర్తి, ఉరుమడ్ల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో కొనుగోలు కేంద్రాల క్లస్టర్ ఇన్‌చార్జ్ షణ్ముఖచారి, సిబ్బంది యు.నాగరాజు, నర్సిరెడ్డి, ఏఈఓ వికాస్, మనీష్ పాల్గొన్నారు.

కనగల్‌లో..

కనగల్ : మండల కేంద్రంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కనగల్ పీఏసీఎస్ సీఈఓ రాంచంద్రారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శంకర్, గిరి రైతులు తదితరులున్నారు.

మునుగోడు : మండలంలోని పులిపలుపుల, కల్వలపల్లి, బీరెల్లిగూడెం, పలివెల, కొంపల్లి, కొరటికల్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ నరేందర్ గురువారం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీఎం శ్రీదేవి, ఏఈఓ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వ్యాన్‌ను ఢీకొట్టి వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి: బైక్‌పై వెళ్తున్న వ్యక్తి హైవేపై ఆపిన వ్యాన్‌ను వెనుక నుంచి ఢీకొట్టి మృతి చెందాడు. ఈ ఘటన నార్కట్‌పల్లి మండలంలోని ఏపీ లింగోటం గ్రామ సమీపంలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన అలవాల వినయ్ చౌటుప్పల్ సమీపంలోని దివీస్ ఫార్మా కంపెనీలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. గురువారం తన బైక్‌పై విధులకు వెళ్తుండగా మార్గమధ్యలో నార్కట్‌పల్లి మండలంలోని ఏపీ లింగోటం సమీపంలో విజయవాడ-హైదరాబాద్ హైవే ఫ్లైఓవర్‌పై ఆపిన వ్యాన్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన వినయ్ అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సైదాబాబు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

చిట్యాల : రైతు బంధు పథకాన్ని నిలుపుదల చేయాలని కేంద్ర ఎలక్షన్ కమిషన్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారని ఆరోపిస్తూ చిట్యాలలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.